ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 42 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 22 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# ఇండియా కూటమికి బుద్ధి చెప్పిన ప్రజలు

## ఐదు దశల్లోనే వారి ఓటమి ఖాయం అయ్యింది



### జూన్ 4న ఫలితాలతో మరింత స్పష్టం
### బీహార్ ప్రచారంలో ప్రధాని మోడీ

పాట్నా, మే 22 (ప్రభాత ఉదయం): అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు, టుక్డే టుక్డే గ్యాంగ్‌పై జూన్ 4న కీలక నిర్ణయం రాబోతోందని ప్రధాని మోడీ అన్నారు. ఇంతవరకూ జరిగిన ఐదు విడతల పోలింగ్‌లో 'ఇండి' కూటమి పూర్తిగా ఓటమిపాలైందన్నారు. ఇండియా కూటమి పాపాలతో 21వ శతాబ్దపు భారతదేశం పురోగమించ లేదని, ఆ కారణంగానే ప్రతి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలకు గట్టి గుణపాఠం చెబుతున్నారని అన్నారు. విపక్ష పార్టీల సారథ్యంలోని 'ఇండియా' కూటమిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శల దాడి కొనసాగిస్తున్నారు. 21వ శతాబ్దపు భారతదేశాన్ని ..మిగతా 2లో

# ఘనంగా రాజీవ్ వర్ధంతి



### నివాళి అర్పించిన సిఎం రేవంత్ తదితరులు

హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రధానిగా ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. నగరంలోని సోమాజిగూడలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ..మిగతా 2లో

# మనీశ్ సిసోడియా జ్యూడీషియల్ కస్టడీని పొడగించిన ఢిల్లీ కోర్టు



న్యూఢిల్లీ, మే 22 (ప్రభాత ఉదయం): ఢిల్లీ రౌజ్ ఎవెన్యూ కోర్టు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీశ్ సిసోడియా జ్యూడీషియల్ కస్టడీని మే 31 వరకు పొడగించింది. సిసోడియా ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో 2023 ఫిబ్రవరి నుంచి జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆయన బాస్ అరవింద్ కేజ్రీవాల్ ని కూడా మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేశారు. కానీ ఆయన ప్రస్తుతం జూన్ 2 వరకు తాత్కాలి బెయిల్ పై బయట ఉన్నారు. ఈడి, సిబిఐ దాఖలు చేసిన అవినీతి మనీ లాండరింగ్ కేసులో మనీశ్ సిసోడియా బెయిల్ వినతులపై ఢిల్లీ కోర్టు నేడు సాయంత్రం 5 గంటలకు తీర్పు వెలువరించనున్నది. మే 14న ఢిల్లీ కోర్టు తన తీర్పు ఉత్తర్వును రిజర్వులో పెట్టింది. కాగా ఈడి, సిబిఐ మనీశ్ సిసోడియాను బెయిల్ పై విడుదల చేయబోవడాన్న వ్యతిరేకిస్తున్నాయి.

# ధాన్యం కొనుగోళ్లపై దుష్ప్రచారం

- వరివేస్తే ఉరి అన్నవారా.. విమర్శించేది
- చివరి గింజవరకు కొంటూనే ఉంటాం
- తడిసిన, మొలకెత్తిన ధాన్యం కూడా సేకరిస్తాం
- సన్న వడ్లకు రూ.500 బోనస్‌తో మొదలు పెట్టాం
- అబద్దాలతో రైతులను ఆందోళనకు గురిచేస్తే ఊరుకోం
- బిఆర్ఎస్, బిజెపిల తీరుపై మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి



హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): ధాన్యం కొనుగోళ్లపై తప్పుడు ప్రచారం మానుకోవాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. రైతులను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే కావాలని దుష్ప్రచారాలు చేయడం, అబద్దాలు చెప్పడం అలవాటుగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు వడ్లు కొంటామని ఈ సందర్భంగా భట్టి వెల్లడించారు. గత బిఆర్ఎస్ సర్కార్ రైతులను పట్టించుకోలేదని, ప్రచారార్భాటాలు మాత్రం దండిగా చేసిందని విమర్శించారు. వరివేస్తే ఉరి అన్నవారా విమర్శలు చేసేదని మండిపడ్డారు. సన్న వడ్లకు రూ.500 బోనస్‌తో మొదలు పెడతామని చెప్పారు. రైతుల పేరు మీద రాజకీయాలు చేయొద్దని ఆ రెండు పార్టీల నేతలకు ఆయన సూచించారు. స్వార్థ రాజకీయాల కోసం రైతులను వాడుకుంటున్నారని ఆగ్రహించారు. గత సర్కార్ తడిసిన వడ్లను కొనలేదని విమర్శించారు. తాము తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ రేటుకే కొంటున్నామని తెలిపారు. 15 రోజుల ముందు నుంచి వడ్లు కొనుగోలు పక్రియ ప్రారంభించామని చెప్పారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ స్వార్థం కోసం బీఆర్ఎస్ బీజేపీ నేతలు అడ్డగోలుగా మాట్లాడొద్దని సూచించారు. గత బిఆర్ఎస్ మోసం చేసిన ..మిగతా 2లో



### ప్రపంచంతో పోటీ పడేలా

# పారిశ్రామిక విధానాలు

### పారిశ్రామిక అభివృద్ధికి కొత్తగా ఆరు పాలసీలు
### కార్మికులకు ఉపయోగపడేలా పవర్‌లూమ్, హ్యాండ్‌లూమ్ పాలసీ
### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడేలా విధానాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు సంబంధించి మంగళవారం అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. టెక్స్ టైల్స్‌కు సంబంధించి రాష్ట్రంలోని పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్ పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ ..మిగతా 2లో

### లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ

# బీజేపీ గెలుస్తుంది, కానీ..

### ప్రశాంత్ కిషోర్ ట్విస్ట్




న్యూఢిల్లీ, మే 22 (ప్రభాత ఉదయం): ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమిదేనని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తాజాగా వెల్లడించారు. దేశంలో 5 వ విడత ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత.. మంగళవారం ఓ నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఎన్నికల్లో విజయం బీజేపీదేనని స్పష్టం చేశారు. అయితే లోక్‌సభలో సగం సీట్లే రావాల్సిన బీజేపీ.. 370 పైగా సీట్లు వస్తాయని రాజకీయ ఉపన్యాసాల ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేలా చేసి కమలం పార్టీకి క్రెడిట్ ఇచ్చారు. అయితే 370 సీట్లు అందుకోవడంలో మాత్రం బీజేపీ విఫలం అవుతుందని ప్రశాంత్ కిషోర్ తేల్చి చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని చెప్పిన ప్రశాంత్ కిషోర్.. అయితే ఆ పార్టీ చెప్పినట్లుగా 370 స్థానాలు మాత్రం రావని తెగేసి చెప్పారు. అయితే ఈ సార్వత్రిక ఎన్నికల్లో 370, 400 సీట్లు సాధిస్తామని బీజేపీ తెలివిగా వ్యవహరిస్తోందని.. అయితే అదే రాజకీయాలను, ప్రజలను ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. ఇలా 370, 400 వస్తాయని చెప్పడం.. ఆ పార్టీకి లాభమేనని వెల్లడించారు. అయితే బీజేపీకి 370 సీట్ల కంటే తక్కువ వస్తే.. అది తీవ్ర చర్చనీయాంశంగా మారుతుందని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. గత 3, 4 నెలల నుంచి ఎక్కడ చూసినా 370 సీట్లు, 400 సీట్ల గురించే చర్చ జరుగుతోందని చెప్పిన ప్రశాంత్ కిషోర్.. ..మిగతా 2లో

# 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు.. నిరుద్యోగ భృతి ఊసే లేదు: కేటీఆర్

నల్లగొండ, మే 22 (ప్రభాత ఉదయం): నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు.. నిరుద్యోగ భృతి ఊసే లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖమ్మం -వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం-నల్లగొండ -వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో 4 లక్షల 70 వేల మంది పట్టభద్రులు ఉన్నారు. మరి అరచేతిలో వైకుంఠం చూపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా..? పదేండ్ల పాటు నిజాయితీగా పని చేసిన బీఆర్ఎస్‌కు ఓటెద్దామా..? ఒక గోల్డ్ మెడల్ సాధించి ప్రజాసేవకు అంకితమైన రాకేశ్ రెడ్డికి ఓటేద్దామా..? మీడియా, యూట్యూబ్ అడ్డం పెట్టుకుని దందాలు చేసే చీటర్లకు ఓటేద్దామా..? అనేది ఆలోచించాలని పట్టభద్రులకు కేటీఆర్ సూచించారు. ఎన్నికల్లో ..మిగతా 2లో



# తెలంగాణలో యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జ్ విసిలు



### పది యూనివర్సిటీల బాధ్యతలను ఐఎఎస్‌లకు అప్పగింత
### ఉస్మానియాకు దాన కిశోర్..జెఎన్టీయూకు బుర్రా వెంకటేశం
### తెలుగు వర్సిటీ విసిగా శైలజారామయ్యర్‌ల నియామకం

హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): తెలంగాణలోని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల పదవీకాలం ముగియడంతో ఇన్‌ఛార్జ్ విసిలను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఇంఛార్జ్ వీసీలను నియమించారు. సీనియర్ ఐఏఎస్ అధికారులకు ఇంఛార్జ్ వీసీలుగా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా దాన కిషోర్ నియమితులయ్యారు. జేఎన్టీయూ ఇంఛార్జ్ వీసీగా బుర్రా వెంకటేశం, కాకతీయ యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా కరుణ వాకాటి,తెలంగాణ యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా సందీప్ సుల్తానియా, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా రిజ్వి, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా శైలజ రామయ్యర్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా నవీన్ మిట్టల్, శాతవాహన యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా సురేంద్రమోహన్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ జయేష్ రంజన్, పాలమూరు యూనివర్సిటీ ఇంఛార్జ్ వీసీగా నదీం అహ్మద్‌లను ప్రభుత్వం నియమించింది.

# ధాన్యం కొనుగోళ్లపై దుష్ప్రచారం



మొదటి పేజీ తరువాయి...

మాదిరిగా కాకుండా...వర్షాలకు తడిచిన ధాన్యం కూడా కొంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే రాజకీయాలు చేయడం అలవాటు కనుక ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అబద్దాలు చెప్పడం భారాస నేతలకు అలవాటన్నారు. 15 రోజుల ముందుగానే ధాన్యం కొంటున్నట్లు వివరించారు. గతం కంటే ఎక్కువగా 7,215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు చెప్పారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని అప్పటి ప్రభుత్వం కొనలేదని గుర్తు చేశారు. 'చివరి గింజ వరకూ కొంటాం.. రైతులు ఆందోళన చెందవద్దని భట్టి భరోసా ఇచ్చారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యానికి కూడా ఎంఎస్‌పీ ఇచ్చి తీసుకుంటాం. ధాన్యం రైతులకు మూడు రోజుల్లోనే డబ్బు అందిస్తున్నాం. వర్షసూచనపై ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇవ్వాలి. రూ.500 బోనస్ సన్న ధాన్యానికే అని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రూ.500 బోనస్ అనేది సన్న ధాన్యం నుంచి మొదలుపెట్టాం' అని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో వరి కొనుగోళ్ల విషయంలో రైతులు) ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ధాన్యం తడిసినా, చివరకు మొలకెత్తిన గింజలు కూడా కొంటామని వెల్లడించారు. రేటు తగ్గించకుండా కొంటామని అన్నారు. దీంతోపాటు వరి ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. ఈ అంశం ప్రతిపక్షాలకు రుచించడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రైతులను ఇబ్బంది పెట్టేందుకు రాజకీయాలను వాడొద్దని ప్రతిపక్షాలకు డిప్యూటీ సీఎం హితవు పలికారు. రాష్ట్రంలో అసలు ధాన్యమే కొనుగోలు చేయడం లేదు, కల్లాల్లోనే ధాన్యం తడిసి ముద్దవుతుందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క తెలిపారు. అందులో నిజం లేదని చెప్పారు. గత ఏడాది ఇదే సమయంలో తాను పాదయాత్ర చేస్తుండగా రోడ్ల వెంట ధాన్యం కుప్పలుగా పోసి రైతులు ఇబ్బంది పడేవారని భట్టి గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం గత ప్రభుత్వం కంటే 15 రోజులు ముందుగానే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ మాదిరిగా కాకుండా మీకంటే ఎక్కువ కేంద్రాల్లో 7,245 కొనుగోళ్లను ప్రారంభినట్లు స్పష్టం చేశారు. ఎన్ని టన్నుల ధాన్యం పండినా కూడా కొంటామని స్పష్టం చేశారు. ఇక ధాన్యం బోనస్ విషయానికి వస్తే సన్న బియ్యానికే రూ. 500 బోనస్ అనలేదని, సన్నాలతో 500 రూపాయల బోనస్ ప్రక్రియను మొదలు పెట్టామని చెప్పారు. నాటి సీఎం కేసీఆర్ వరి వేస్తే ఉరే అని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న రైతు అనుకూల నిర్ణయాలు ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని భట్టి అన్నారు. రైతుల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరగడంతో ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తప్పుడు సమాచారం ప్రజల్లోకి తీసుకెళ్లవద్దని కోరారు.




## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులర్పించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు**

కూకట్‌పల్లి,మే 21 (ప్రభాత ఉదయం) భారత దేశ మాజీ ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ లోని ప్రగతి నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, దీనబందు కాలనీ సర్కిల్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి కూకట్ పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ వర్ధంతి

మొదటి పేజీ తరువాయి...

ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇండియా కూటమికి బుద్ధి చెప్పిన ప్రజలు

మొదటి పేజీ తరువాయి...

'ఇండి' కూటమి పాపాలు ముందుకు తీసుకువెళ్లలేవని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఆరో విడత ప్రచారంలో భాగంగా బీహార్ లోని ఈస్ట్ చంపరాన్‌లో మంగళవారంనాడు జరిగిన ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీలు దేశాన్ని 60 ఏళ్ల పాటు ధ్వంసం చేశాయని, మూడు, నాలుగు తరాల జీవితాలను నాశనం చేశాయని మోదీ విమర్శించారు. 60 ఏళ్లలో ఈ వ్యక్తులు భారీ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. స్విస్ అకౌంట్లు తెరిచారు. మీ పిల్లలకు చదువుకునేందుకు స్కూళ్లులేవు. వారి పిల్లలు మాత్రం విదేశాల్లో చదువులు కొనసాగించారు. పేదల కష్టాల పాలయ్యారని అన్నారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై ప్రధానమంత్రి మోదీ పరోక్ష విమర్శలు చేస్తూ, జూన్ 4 తర్వాత మోదీ బెడ్ రెస్ట్ తీసుకుంటారని ఇక్కడ ఒకరు అన్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. అయితే దేశంలోని ఏ ఒక్కరూ తమ జీవితంలో బెడ్ రెస్ట్ తీసుకోకూడదని తాను భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. దేశ ప్రజలంతా పూర్తి శక్తిసామర్థ్యాలతో ఉండాలని కోరుకుంటు న్నానని అన్నారు. జంగిల్ రాజ్ వారసుల నుంచి ఇంతకంటే ఏమి ఆశిస్తాం. మోదీని ఆడిపోసుకోవడం మినహా ఈ ఎన్నికల్లో వాళ్లు మాట్లాడేందుకు ఎలాంటి అంశాలు లేవని మోదీ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ఏడు విడతల లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఆరో విడత పోలింగ్ జూన్ 25న జరుగనుంది.



## కీరవాణి, అందెశ్రీతో రేవంత్ భేటీ

**త్వరలో సరికొత్తగా 'జయజయహే తెలంగాణ'**

హైదరాబాద్, మే 22 (ప్రభాత ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, ప్రజా గేయ రచయిత అందెశ్రీతో సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రీయ గీతం అయిన 'జయ జయహే తెలంగాణ..' పాటను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దందుకు గానూ సీఎం రేవంత్ వీరితో భేటీ అయ్యారు. త్వరలో వీరి ఆధ్వర్యంలో మరింత నూతనంగా జయజయహే పాట రూపుదిద్దుకోబోతోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాకవి, ప్రకృతి కవిగా డాక్టర్ అందెశ్రీకి పేరు ఉంది. ఇప్పటికే ఉన్న 'జయజయహే తెలంగాణ జననీ జయకేతనం' అనే పాటను అందెశ్రీ రచించారు. ఈ పాట చాలా పాపులర్ అయింది. తెలంగాణ ప్రజలు ఇప్పటికీ విద్యాసంస్థల్లో, ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో తెలంగాణ జాతి గీతంగా, ప్రార్థనా గీతంగా కూడా ఈ పాటను పాడుకుంటారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరాక ఈ పాటను తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## దేశాభివృద్ధి, దేశ సమైక్యత కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

**నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్... సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి... టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..**



కూకట్‌పల్లి, మే 21 (ప్రభాత ఉదయం) భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ రాజీవ్ సర్కిల్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా సుస్థిరపాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచారని, రాజకీయాలంటే ఇష్టం లేకపోయినా ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా శాస్త్ర సాంకేతిక రంగ వృద్ధికి ఊతమిచ్చారని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దివంగత రాజీవగాంధీ దేశానికి చేసిన సేవలు ఎన్నడూ మరువలేనివని, విద్యార్థులకు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది రాజీవ్ గాంధీయేనని, సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన రాజీవగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గంధం రాజు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, మేకల రమేష్, అరవింద్ రెడ్డి, ఫణి కుమార్, గిడుగు అప్పారావు, విట్టల్ రెడ్డి, రామారావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, రేష్మ, స్వరూప, గోపాల్ చౌదరి, శేఖర్ గజానంద్, అశోక్, అరవింద, ప్రణతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బస్తి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు చంద్రారెడ్డి..**

కూకట్‌పల్లి, మే 21 (ప్రభాత ఉదయం) పాపిరెడ్డి నగర్ బస్తి సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తామని పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు . మంగళవారం పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 3 సి బ్లాక్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు స్థానికులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్.భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్ , కాంగ్రెస్ నాయకులు, బస్తి వాసులు జి.బి కన్నారావు, వనం ఆంజనేయులు, సజ్జన యాదగిరి, తాటి కిరణ్, ఎం కనకారెడ్డి, వెంకటేశ్వరరావు, సంపత్ రెడ్డి, శ్రీనివాస్ , కేశవరెడ్డి, రాము గౌడ్, దామోదర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .



## ప్రపంచంతో పోటీ పడేలా పారిశ్రామిక విధానాలు

మొదటి పేజీ తరువాయి...

టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తున్నామని సీఎంకు వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ దేశాల్లో ది బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు. పారిశ్రామికాభివృద్ధి రాష్ట్ర ప్రయోజనాలను మెరుగు పరుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పలువురు పాల్గొన్నారు.




## లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ బీజేపీ గెలుస్తుంది, కానీ..

మొదటి పేజీ తరువాయి...

ఇది బీజేపీ వ్యూహంలో భాగమో లేక ప్రతిపక్షాల బలహీనతగా భావించవచ్చని పేర్కొన్నారు. అయితే ఇది మాత్రం బీజేపీ టార్గెట్‌ను 272 నుంచి 370 కి పెరిగేలా చేసిందని తెలిపారు. ఇది తప్పకుండా బీజేపీకే లాభమని చెప్పారు. ప్రస్తుతం నరేంద్ర మోదీ ఓడిపోతారని ఎవరూ చెప్పలేరని.. అయితే బీజేపీ చెబుతున్నట్లు 370 సీట్లు మాత్రం రావని వెల్లడించారు. అయితే బీజేపీకి 320 సీట్లు వచ్చినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. 543 స్థానాలున్న లోక్‌సభలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 272 సీట్లు గెలుచుకుంటే సరిపోతుంది. ఇక 2014 లో నరేంద్ర మోదీ తొలిసారి అధికారంలోకి వచ్చిన ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్.. బీజేపీ, నరేంద్ర మోదీతో కలిసి పనిచేశారు. 2024 లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని.. కానీ 2019 ఎన్నికల్లో వచ్చిన సీట్ల కంటే కొంచెం ఎక్కువ స్థానాలు గెలువవచ్చని ప్రశాంత్ కిషోర్ అంచనా వేశారు. అధికారంలో ఉన్న పార్టీపై కోపం ఉంటే.. ఆ పార్టీకి సరైన ప్రత్యామ్నాయం ఉండాలని.. అప్పుడే ప్రజలు వారికి ఓటు వేస్తారని చెప్పారు. నరేంద్ర మోదీపై ప్రజల్లో ఆగ్రహం ఉందని చెప్పలేమని పేర్కొన్నారు. ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని ప్రాంతాల్లో ఉన్న దాదాపు 325 సీట్లు.. 2014 నుంచి బీజేపీకి బలమైన కోటగా ఉన్నాయని చెప్పారు. తూర్పు-దక్షిణ భారత దేశంలో బీజేపీకి పెద్దగా పట్టు లేదని.. ఏదైనా నష్టం జరిగితే అది ఆ ప్రాంతాల్లోనే జరగాలని ప్రశాంత్ కిషోర్ విశ్లేషించారు. అయితే ఈసారి మాత్రం బీజేపీకి దక్షిణాదిన, తూర్పున ఓట్లు, సీట్లు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. అయితే నరేంద్ర మోదీ చేసిన పొరపాట్లను ఇండియా కూటమి నేతలు సరిగా ఉపయోగించుకోలేదని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. ఇండియా కూటమి ఏర్పాటే చాలా ఆలస్యం అయిందన్నారు. ఇక ఇండియా కూటమిలో ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో ప్రకటించడంలో విఫలమైందని చెప్పారు. బీజేపీకి వ్యతిరేకంగా బలమైన వ్యక్తిని, శక్తిని ఇఇండియా కూటమి చూపించలేకపోయిందని పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడమే తమ లక్ష్యం అని చెబుతున్న ప్రతిపక్షాలు గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో దారుణమైన ఓటమిని చవిచూసినట్లు తెలిపారు.




## 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు.. నిరుద్యోగ భృతి ఊసే లేదు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చిన హామీ ప్రకారం.. జాబ్ క్యాలెండర్ లేదు. మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ అంటున్నాడు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. ఉద్యోగాలు ఇచ్చామని డైలాగులు కొడితే నమ్మేందుకు మనం పిచ్చోళ్లామా..? కాంగ్రెస్ చెప్పిన 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు. మీ తరపున కొట్లాడాలి అంటే మాకు బలమివ్వాలి. కానీ బాకాలు ఊదేవాళ్లకు కాదు అని కేటీఆర్ చెప్పారు.

**ఐదు నెలల్లోనే ఐదేండ్ల అపఖ్యాతిని మూటగట్టుకుంది..**

ఈ ప్రభుత్వం ఐదు నెలల్లో అన్ని వర్గాలను మోసం చేసింది. ఐదు నెలల్లోనే ఐదేండ్ల అపఖ్యాతిని మూటగ్టటుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. బ్రహ్మాండంగా ఉన్న పరిస్థితిని చెడగొట్టుకున్నామని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పుడైనా ఆలోచించి ఓటేయండి.. ఆగం కాకండి. ఎవరి వల్ల లాభం జరుగుతదో ఆలోచించాలి. బ్లాక్ మెయిలర్లు, దందాలు చేసేటోళ్లకు అవకాశం ఇస్తే సమాజానికి తీవ్ర నష్టం. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్న సన్నాసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే గ్రాడ్యుయేట్లు సరైన తీర్పునివ్వాలి. ఈ ఎన్నికల్లో రాకేశ్ రెడ్డికి ఆశీర్వాదం ఇస్తే ప్రభుత్వం నిలదీసే అవకాశం ఉంటుంది అని కేటీఆర్ అన్నారు.

# యేసయ్య మార్గంలో నమ్మకంగా ముందుకు సాగాలి

## రెవరెండ్ సామ్యూల్ పరంజ్యోతి


బైబిల్ సందేశాలను వివరిస్తున్న రెవరెండ్ సామ్యూల్ పరంజ్యోతి


ప్రార్ధన లలో పాల్గొన్న పాస్టర్లు


పాటలు పాడుతున్న చర్చ్ క్వయర్ బృందం


రెవరెండ్ సామ్యూల్ పరంజ్యోతిని సన్మానిస్తున్న పాస్టర్లు


పాస్టర్ ఎబినేజర్ పాల్


రెవరెండ్ కె. సుందర్ పాల్


రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ గురించి ప్రార్ధనలు చేస్తున్న రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మల్ల


రెవరెండ్ సామ్యూల్ రాజ్, రెవరెండ్ ఈ మనోహరంలు

బుద్వేల్, మే21(ప్రభాత ఉదయం) : యేసయ్య మార్గములో నడుచుకుంటున్న క్రైస్తవ సంఘాల కాపరు లు దేవుడు తమకిచ్చిన తలాంతులను గట్టిగా పట్టుకొని ముందుకు సాగాలని మహబూబ్ నగర్ లోని రెమా వర్షిప్ సెంటర్ కు చెందిన రెవరెండ్ సామ్యూల్ పరం జ్యోతి అన్నారు . మంగళవారం రాజేంద్రనగర్ మండల పాస్టర్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు రెవరెండ్ సామ్యూల్ రాజ్ అధ్యక్షతన బుద్వేల్ జెసీఎఫ్ జీ ఎం చర్చ్ పాస్టర్ కె.ఎబినేజర్ పాల్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బైబిల్ సందేశాలను అందజేసిన రెవరెండ్ సామ్యూల్ పరంజ్యోతి మాట్లాడుతూ, యేసయ్య సేవ ఇష్టంగా, నిష్టగా చేయాలన్నారు. దేవుడిపై ఆధారపడి సేవ చేసే సేవకులను అమితంగా ఆశీర్వదిస్తాడన్నారు. డబ్బు కోసం, లోక సంబంధమైన ఆశీర్వాదాల కోసం కాకుండా దేవునిపై దృష్టి నిలిపి ముందుకు సాగితే వారి జీవితాలలో యేసయ్య వెలుగులు ప్రసాదిస్తాడన్నారు. ఈ సందర్భంగా హైదర్ షాకోట్ హిమగిరి నగర్ లోని పెనుయేల్ గాస్పల్ చర్చ్ పాస్టర్, పాస్టర్స్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు డాక్టర్ జాషువా గుమ్మల్ల మంగళవారం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రాజేంద్రనగర్ మన్నా చర్చ్ పాస్టర్, పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ కోసం, బుద్వేల్ లోని జే సీ ఎఫ్ జీ ఎం చర్చ్ పాస్టర్ ఎబినేజర్ పాల్ కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దేవుని సేవలో సేవకులిద్దరు మరింత ముందుకు సాగాలని, దేవుని ఆశీర్వాదాలు వారి సంఘాలపై , కుటుంబాలపై సమృద్ధిగా ఉండాలని ప్రార్ధన చేశారు . రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె. సుందర్ పాల్ మాట్లాడుతూ, త్వరలో క్రైస్తవ యవనస్తులు (యూత్), నాయకులు (లీడర్స్) తో వేర్వేరుగా రెండు కమిటీలు వేయనున్నట్లు ప్రకటించారు. జూన్ 5వ తేదీన రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యం లో నగర శివాజీలోని ఓ రిసార్ట్స్ లో ప్రత్యేక ప్రార్ధనలు, గెట్ టు గెదర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి. స్వర్ణ కుమార్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ థామస్ కురియన్, రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఈ మనోహరం, ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి రెవరెండ్ జే పీ పాల్, కార్యవర్గ సభ్యులు పాస్టర్ పాల్ దేవదాజ్, రెవరెండ్ డి ఆనంద్ పాల్, రెవరెండ్ రాజారామ్, రెవరెండ్ సురేష్, కోరని సదానందంతోపాటు పలువులు పాస్టర్లు పాల్గొన్నారు.


భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కె ఎస్ దయానంద్ తదితరులు

# దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి రాజీవ్ గాంధీ

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్)

బుద్వేల్, మే21(ప్రభాత ఉదయం): బడుగు బలహీన వర్గాల నాయకుడు, నవ భారత నిర్మాణ సృష్టికర్త, దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ (డేవిడ్)అన్నారు. పేదల పెన్నిధి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధి బుద్వేల్ టీచర్స్ కాలనీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా కోరని దయానంద్ మాట్లాడుతూ...దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. రాజీవ్‌గాంధీ కంప్యూటర్, టెలికమ్యూనికేషన్లను దేశానికి పరిచయం చేశారని, రక్షణ రంగంలో అత్యాధునిక ఆయుదాలను సమ కూర్చి దేశ పూరోభివృద్ధికి దోహదపడ్డారన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో అనేక విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించారని కోరని దయానంద్ కొనియాడారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వెనకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని వారు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరని ఉదయ్ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో సంస్కరణలు తీసుకు వచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, మే 21 (ప్రభాత ఉదయం) భారతదేశ గొప్ప నేత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, హాఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత గౌడ్ నివాళులు అర్పించారు. మంగళవారం నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ, యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచాడని కొనియాడారు. ఓటింగ్ వయస్సును తగ్గించడం, పంచాయతీరాజ్, టెలికాం, ఐటీ విప్లవం వంటి స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం, బహుళ జోక్యాల ద్వారా 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారని, వారి అమర వీరునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



కూకట్‌పల్లి, మే 21 (ప్రభాత ఉదయం) ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్ననను పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించాలని రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ కోరారు. ఈ మేరకు ప్రతి ఒక్క కార్యకర్త తీన్మార్ మల్లన్న విజయానికి కృషిచేసి ఆయనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భముగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలను బయటికి తీసి రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని ముఖ్య నేలను ఆదేశించారు. అలాగే గత ప్రభుత్వం యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసిందని, నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తమని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర యువతను మోసం చేసిన ఘనత కేసీఆర్ దే నన్నారు. కేంద్రంలో బీజేపీ కూడా గత పదేండ్ల పాలనలో ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేసిందని, బీజేపీ , బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యం వలన యువత తన భవిష్యత్తు కోల్పోదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మెగా డీఎస్సీ ప్రకటించిందని, కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించిందని, ములుగు వైద్య కళాశాల యందు కూడా ఉద్యోగ భర్తీకి ప్రకటన కూడా విడుదల చేసిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి ఉద్యోగ భర్తీ చేసిన ప్రభుత్వం కూడా కాంగ్రెస్ పార్టీయే కానీ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కావని, కాబట్టి చదువుకున్న పట్టభద్రులందరూ మరోసారి ఆలోచించుకుని తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్న కూడా గత కొద్ది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ప్రభుత్వ అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నిస్తే కావాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్న మీద ఎన్నో అక్రమ కేసులు పెట్టిందని, అక్రమ అరెస్టులకు మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తి మల్లన్న కావున పట్టభద్రులందరూ కూడా మే 27 న హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ జన్మదిన వేడుకలు

బుద్వేల్, మే21(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ మన్నాఫుల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ జన్మదిన వేడుకలు మంగళవారం చర్చ్ ఆవరణలో యౌవణస్థులు అందరు కలిసి ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ సిహెచ్ ప్రభావతి తోపాటు చర్చి యూత్ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్



# అధునాతన టెక్నాలజీలు వినియోగించి మందుల వినియోగాన్ని తగ్గించాలి

## డాక్టర్ పి.రఘురామి రెడ్డి

రాజేంద్రనగర్,మే21(ప్రభాత ఉదయం) తమ వ్యవసాయ ఉత్పత్తుల్ని సరైన సమయంలో%జూశీ%సరైన విధంగా మార్కెట్లో అమ్ముకోవడం అనేది రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్,పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.రఘురామి రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యాసంస్థలో రెండు రోజులపాటు జరగనున్న "అమ్మకందారులు – కొనుగోలుదారుల సదస్సు" మంగళవారం ప్రారంభమైంది.నాబార్డ్ సహకారంతో దీన్ని నిర్వహిస్తున్నారు.ఈ సదస్సులో పి.రఘురామి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ పి.రఘురామి రెడ్డి మాట్లాడుతూ...ఇతర పరిశ్రమల్లో అధిక ఉత్పత్తి చేసినప్పుడు బోనస్ లభిస్తుందని,కానీ వ్యవసాయ రంగంలో ఒక్కోసారి అధిక ఉత్పత్తి కారణంగా పెనాల్టీలు (నష్టాలు) భరించాల్సి రావడం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఉమ్మడి నల్గొండ,మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులు (ఎపిఓ) హాజరయ్యారు.త్వరగా పాడైపోయే టమాటాలు,పూలు,కూరగాయలు వంటి ఉత్పత్తుల మార్కెటింగ్ జటిలమైన సమస్య అని ఆయన అన్నారు.మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధునాతన టెక్నాలజీలు వినియోగించి ఎరువులు,పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి ఎపిఓ లు వ్యవసాయంలో ఇతర రైతులకి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు.భవిష్యత్తులో ఎపిఓ లు చాలా కీలకపాత్ర పోషించనున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.వ్యవసాయ ఉత్పత్తుల్ని ఎక్కడ పండించారు,ఎరువులు,పురుగుమందుల్ని ఏ మేరకు వినియోగించారు అన్న అంశాలపై నేడు వినియోగదారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని రైతులు ఈ విషయాన్ని గమనించాలని రఘురామి రెడ్డి సూచించారు.వ్యవసాయ ఉత్పత్తుల్లో నాణ్యత, వైవిధ్యం,స్వచ్ఛతలకి ప్రాధాన్యమిస్తే మార్కెట్ చేసుకోవడం సులువు అవుతుందని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి.లక్ష్మీబాయి అన్నారు.తమ శాఖ పరంగా రైతులకి వీలున్నంత వరకూ సేవలు అందిస్తున్నామన్నారు.రైతులు తమ ఉత్పత్తులు శుభ్రం చేయడం,గ్రేడింగ్ చేయడం, ఎండబెట్టడం వంటి అంశాల పైన ప్రత్యేక దృష్టి పెడితే మంచి ధర లభిస్తుందని లక్ష్మీబాయి వివరించారు. కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల్ని ఆరు నెలల పాటు తమ శాఖ గిడ్డంగుల్లో నిల్వ చేసుకోవడానికి కూడా ఒక పథకం అమలు చేస్తున్నట్లు లక్ష్మీబాయి వివరించారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సీమ,విస్తరణ సంచాలకులు డాక్టర్ వి.సుధారాణి,ఐసిఆర్ –ఐఐఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం,విస్తరణ విద్యా సంస్థ సంచాలకులు డాక్టర్ ఎం.జగన్ మోహన్ రెడ్డి,నాబార్డ్ ప్రతినిధి ఎం.వినయ్ కుమార్,ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్,ప్రొఫెసర్ డాక్టర్ కె.మధుబాబు,రైతులు, శాస్త్రవేత్తలు,పరిశ్రమల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.



స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సదాలక్ష్మి

# సాంకేతిక విప్లవకారుడు రాజీవ్ గాంధీ

## పిసిసి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి

రాజేంద్రనగర్, మే 21(ప్రభాత ఉదయం) దేశంలో టెక్నాలజీ ని తీసుకువచ్చి విప్లగాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప నాయకుడు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని పిసిసి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదా లక్ష్మీ అన్నారు. మంగళవారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉదం గడ్డ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదాలక్ష్మి మాట్లాడుతూ... స్వర్గీయ రాజీవ్ గాంధీ హాయంలో పల్లెలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయటం, యువతకు 21 ఏళ్లకు ఓటు హక్కు కల్పించడం విక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. రాజీవ్ గాంధీ హాయంలో దేశం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళ్లిన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్ళు సరోజ, సరిత, లలిత, జ్యోతి, మన్నెమ్మ, సుగుణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

రాజేంద్రనగర్, మే 21(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్,కాటేదాన్, గగన్ పహాడ్, హిమాయత్ సాగర్ ప్రాంతాలలో బుధవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్, హాథిరాం, ప్రవీణ్, శ్రీనివాస్ లు తెలిపారు. ఈ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11:00 నుండి 12:30 వరకు కింగ్స్ కాలనీ ఫేస్ –1 ఫేస్ –2, ఫేస్ –3, ఫేస్ 4 లలో న్యూరు కాలనీ రిజ్వాన్ కాలనీ రొమాన్స్ హొటల్ ఎక్సెల్ స్కూల్ , మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగున్నర గంటల వరకు శాస్త్రి పురం రిజ్వాన్ కాలనీ ఓవైసీహెచ్ డైమండ్ హిల్స్ మాముకి హొటల్ నాసర్

### గగన్ పహాడ్ లో...

గగన్ పహాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పాష్యం బండ, ఆర్ జి కే , మంజీరా కండక్టర్, వివిఎన్ఆర్ వెంచర్ గుంతాలలో ఉదయం 10 నుండి 11:30 గంటల వరకు త్రిషాల విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఒకటిన్నర గంటల వరకు త్రిశల లేఔట్ లో, తమిళనాడు హొటల్ డైమండ్ వే బ్రిడ్జ్, బుద్వేల్ రైల్వే స్టేషన్ ,పరివార డాబా, ఆర్ఈసి, ఆరంఘర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2:30 నుండి నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు.

### రాజేంద్రనగర్ లో...

నారం విద్యుత్ లీడర్ పరిధిలో ఉదయం పదిన్నర నుండి 11:30 వరకు నారా మేనేజ్ డిసిపి ఆఫీస్ పరిసర ప్రాంతాలలో, రాజేంద్రనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఒకటిన్నర గంట వరకు రాజేంద్రనగర్ మాణిక్యమ కాలనీ అంబేద్కర్ నగర్ హనుమాన్ నగర్, గాంధీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు గాంధీ నగర్ ఓ ఆర్ ఆర్ కొత్తవాళ్ళు కూడా మజీద్ పరిసర ప్రాంతాలు లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని అసిస్టెంట్ ఇంజనీర్ హథిరాం తెలిపారు.



# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం: జడ్‌పి చైర్మన్ సరిత

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 21(ప్రభాత ఉదయం)దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని జెడ్పీచైర్ పర్సన్ సరిత అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ నివాసంలో జెడ్పీ చైర్ పర్సన్ సరిత, గద్వాల మున్సిపల్ చైర్మన్ బివిస్ కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించేందుకు రాజీవ్ గాంధీ కీలక నిర్ణయాలను తీసుకున్నారన్నారు. అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా ఎంపిక దేశ సేవలో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నేడు భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఈ స్థాయిలో పురోగమిస్తుంది అంటే దానికి రాజీవ్ గాంధీ సేవలే నిదర్శనం అని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కొనసాగించాలని సూచించారు. రాజీవ్ గాంధీ ఆశయాల అడుగుజాడలలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సోనియాగాంధీ రాహుల్ గాంధీల ఆశీస్సులతో ప్రజాపాలన అందిస్తున్నామని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మహ్మద్ ఇసాక్, అమరావాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖర్‌రెడ్డి, మహేష్, జనార్ధన్, నాగ శంకర్, స్వామి నాయుడు, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, డి.ఆర్.శ్రీధర్, గువ్వల గోపాల్, ఉప్పేరు సూబాస్, బ్రహ్మానంద రెడ్డి, కరాటే సత్యం, కీఫాయిత్, మృడం రామకృష్ణ, షాష,రాము యాదవ్,కమ్మరి రాము,మేస్త్రీ కృష్ణ, నాగరాజు, గంజి రాము తదితరులు పాల్గొన్నారు.





# పేకాట రాయుళ్లు అరెస్టు

## రూరల్ సిఐ గాంధీ నాయక్

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ,మే21(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్ర సమీపంలోని ధర్మాపూర్ గ్రామ శివారులో గల తోల్ల బండ గుట్ట ప్రాంతంలో ఉన్న బద్రు నాయక్ పొలంలోని మామిడి తోటలో పేకాడుతున్న 12 మందిని మంగళవారం అరెస్టు చేసినట్లు రూరల్ సిఐ గాంధీ నాయక్ తెలిపారు.ఈ సంధర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పక్కా సమాచారంతో తాను,రూరల్ ఎస్ఐ,మహ్మమదాబాద్ ఎస్ఐ,తదితర పోలీస్ సిబ్బందితో దాడీ చేయగా 12 మంది పట్టబడినట్లు,వారితోపాటు ఎనిమిది బైకులు,మూడు ఆటోలు,ఒక జీపు,34,220 రూపాయలను స్వాధీన పరుచుకున్నామని ఆయన తెలిపారు.కేసు రిజిస్టర్ చేసినట్లు,నిందితులను బుధవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ గాంధీ నాయక్ తెలిపారు.



స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ

## కొత్తకోటలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

కొత్తకోట, మే 21(ప్రధాత ఉదయం) దివంగత నేత మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయు రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి కొత్తకోట మండల కేంద్రంలో, పట్టణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ,మేస్త్రీ శ్రీనివాస్,బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జె బోయోజ్ లు మాట్లాడుతూ ...దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి గ్రామాలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి రూపు తీసుకువచ్చిన మహానుభావుడు దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలోకి నడిపిన రథసారథి రాజీవ్ గాంధీ 40 ఏళ్ల వయసులో భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రి అయ్యారు. భారత ప్రభుత్వం మరణానంతరం రాజీవ్ గాంధీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం ఆయన భారతరత్నాన్ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పీజే బాబు, మాజీ సర్పంచ్ ధన్వాడ బాలస్వామి, మున్సిపాలిటీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎంఎ లతీఫ్, మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ %జీవీ% మీషేక్, మాజీ సర్పంచ్ భాలస్వామి,మాజి వార్డు మెంబర్లు సలీం ఖాన్, గంగు బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జె సుభాష్, రాఘవేందర్ గౌడ్, సయ్యద్ లాల్, రెడ్డి జగన్, రాములు యాదవ్, హరీష్ రెడ్డి, సంద వెంకటేష్, సాయిల్ యాదవ్, కృష్ణ, గోకరయ్య నాయుడు, ఎండి సుల్తాన్, మహమ్మద్ ఎజాస్, బాలకొండయ్య యాదవ్, కురుమూర్తి నాయుడు, రాంలాల్ నాయక్, టైలర్ గఫార్,జె నవీన్,జె బాబన్న, ఇమ్రాన్ ఖాన్, లక్ష్మయ్య యాదవ్, సయ్యద్ సిరాజ్ ద్దీన్, అంజన్న యాదవ్, నవీన్ రెడ్డి, దిలీప్ రెడ్డి, జె కురుమయ్య, వెంకటయ్య నాయుడు, మహేష్, కైసర్, కొత్వాల్ చోటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శంషాబాద్‌లో విద్యుత్తు లేని ప్రాంతాలు

శంషాబాద్, మే 21(ప్రభాత ఉదయం) గొల్లపల్లి విద్యుత్తు ఫీడర్ పరిధిలో వివిధ మరల నిమిత్తం బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శంషాబాద్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ భాషా తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ ,రషీద్ గూడ, బహదూర్ గూడ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు, రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించగలరని ఆయన కోరారు.





# గాలి వాన భీభత్సం

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 21(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంతో పాటు గద్వాల మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఈదురు గాలి, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం విధ్వంసం సృష్టించింది. గద్వాల పట్టణంలో బలమైన గాలులకు ప్లెక్సీలు, టూ వీలర్స్ కిందపడాయి. గాలి వాన బీభత్సానికి గద్వాల మండలం జమ్మి చేడు, అనంతపూర్ స్టేజ్ సమీపంలో మహా వృక్షాలు నెలకొరిగాయి. గద్వాల కర్నూల్ జాతీయరహదారి పై వృక్షాలు పడటంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సంఘటన స్థలానికి గద్వాల రూరల్ పోలీసులు చేరుకొని చెట్లను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. అదే విధంగా పలు గ్రామాల్లో ఈదురు గాలులకు రహదా రులపై పెద్ద, పెద్ద చెట్లు విరిగిపోయి రాకపోకలకు అంత రాయం ఏర్పడగా, వాటిని తొలగింపు చర్యలను అధికారులు చేపట్టారు. ఈదురు గాలుల విధ్వంసానికి పలు గ్రామాల్లో సరఫరా నిలిచిపోగ,విద్యుత్ సరఫరాను పునరుద్ధరిచేందుకు ట్రాన్స్‌కో సిబ్బంది చర్యలు చేపట్టారు.



వైద్యం కోసం మంజూరైన ఎల్‌ఓసి పత్రాన్ని అందజేస్తున్న జడ్పి చైర్మన్ సరిత

# వైద్య సహాయం కోసం ఎల్‌ఓసి అందజేసిన- జెడ్పి చైర్ పర్సన్ సరిత

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 21(ప్రభాత ఉదయం) గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన పద్మమ్మ వెంకట్రాములు లకు రెండు లక్షల 50 వేల రూపాయలు, కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన వంశీ కి వైద్య సహాయం కోసం ఒక లక్ష అరవై ఐదు వేల రూపాయల ఓసీలను లను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.అనంతరం జడ్పీ చైర్మన్ సరిత మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వైద్య సేవలకుగాను ఇబ్బంది లేకుండా వైద్యం అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయం క్రింద ఎల్‌ఓసీ అందజేస్తుందని సరిత అన్నారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి,ఆనంద్ గౌడ్,నాగ శంకర్, ఎంపిటిసి మహేష్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు,డి.ఆర్.శ్రీధర్, చింతలన్న,కరాటే సత్యం,జహంగీర్, అశోక్,శివ తదితరులు ఉన్నారు

# ఈసెట్‌లో స్టేట్ ర్యాంక్ సాధించిన జిల్లా వాసి



గద్వాల జిల్లా ప్రతినిధి, మే 21(ప్రభాత ఉదయం)తెలంగాణ ఈ-సెట్ (తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2024) ఫలితాలు సోమవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి విడుదల చేశారు. ఈ-సెట్ ఫలితాలో జోగులాంబ గద్వాల జిల్లా వాసి టి.రఘువర్ధన్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించాడు. గద్వాల పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.ఆంజనేయులు పాగుంటమ్మ దంపతుల కుమారుడు టి.రఘువర్ధన్ హైదరాబాద్‌లోని రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమో పూర్తి చేశాడు. జిల్లాకు చెందిన రఘువర్ధన్ రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, జిల్లా వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# పిడుగుపాటుకు ఎద్దు మృతి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 21(ప్రభాత ఉదయం)పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం గట్టు మండలం బోయలగూడెం గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బోయలగూడెంకు చెందిన కోలంట్ల తిమ్మన్న ఎప్పటిలాగే తన వ్యవసాయ పొలంలో ఎద్దులను కట్టేసి వచ్చాడు. మంగళవారం కురిసిన వర్షానికి పిడుగుపడి కాడెద్దు మృతి చెందింది. సుమారు రూ.లక్ష నష్టం వాటిలిందని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ

చార్మినార్, మే21(ప్రభాత ఉదయం): రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన కమిటీ చైర్మన్ జీ నిరంజన్ రాజీవ్ గాంధీ 33 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు యువతకు 18 సంవత్సరాల ఓటు , కంప్యూటర్ వ్యవస్థను దేశంలో ఈరోజు ప్రజల చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ ఆయన కృషి వల్లనే కంప్యూటర్ టెక్నాలజీ దేశంలోని అన్ని వర్గాల వారికి అందుబాటులో తెచ్చిన వ్యక్తి శ్రీ రాజీవ్ గాంధీ అని అన్నారు ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించినారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించినారు ఈ యొక్క కార్యక్రమంలో జి కన్నయ్యలాలతోపాటు అశోక్ రెడ్డి ఓం ప్రకాష్ శర్మ హాజీ మూసా వెంకటేష్ ముదిరాజ్ శ్యామ్ రావు ముదిరాజ్ ముజాహిద్ హుస్సేన్ ఎండి వదూత్ దినేష్ కుమార్ అశోక్ రెడ్డి ముజీవుల్లా షరీఫ్ దిలావర్ హుస్సేన్ టి చంద్రశేఖర్ ఎం కృష్ణ కుమార్ తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి జి కన్నయ్య లాల్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


# దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన గొప్ప నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ

## కొత్తకోటలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

కొత్తకోట, మే 21(ప్రధాత ఉదయం) దివంగత నేత మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయు రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి కొత్తకోట మండల కేంద్రంలో, పట్టణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ,మేస్త్రీ శ్రీనివాస్,బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జె బోయోజ్ లు మాట్లాడుతూ ...దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి గ్రామాలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి రూపు తీసుకువచ్చిన మహానుభావుడు దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలోకి నడిపిన రథసారథి రాజీవ్ గాంధీ 40 ఏళ్ల వయసులో భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రి అయ్యారు. భారత ప్రభుత్వం మరణానంతరం రాజీవ్ గాంధీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం ఆయన భారతరత్నాన్ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పీజే బాబు, మాజీ సర్పంచ్ ధన్వాడ బాలస్వామి, మున్సిపాలిటీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎంఎ లతీఫ్, మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ %జీవీ% మీషేక్, మాజీ సర్పంచ్ భాలస్వామి,మాజి వార్డు మెంబర్లు సలీం ఖాన్, గంగు బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జె సుభాష్, రాఘవేందర్ గౌడ్, సయ్యద్ లాల్, రెడ్డి జగన్, రాములు యాదవ్, హరీష్ రెడ్డి, సంద వెంకటేష్, సాయిల్ యాదవ్, కృష్ణ, గోకరయ్య నాయుడు, ఎండి సుల్తాన్, మహమ్మద్ ఎజాస్, బాలకొండయ్య యాదవ్, కురుమూర్తి నాయుడు, రాంలాల్ నాయక్, టైలర్ గఫార్,జె నవీన్,జె బాబన్న, ఇమ్రాన్ ఖాన్, లక్ష్మయ్య యాదవ్, సయ్యద్ సిరాజ్ ద్దీన్, అంజన్న యాదవ్, నవీన్ రెడ్డి, దిలీప్ రెడ్డి, జె కురుమయ్య, వెంకటయ్య నాయుడు, మహేష్, కైసర్, కొత్వాల్ చోటు తదితరులు పాల్గొన్నారు.




స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.